

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 03-06-2025 సంపుటి : 07 సంచిక : 20 పేజీలు : 8 వెల : రూ 3-00




వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు లోకేష్. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్'లో..' ఫేక్..ఫ్యాక్ట్'అంటూ జగన్ ఫొటోతో కూడిన ఒక పోస్ట్ చేశారు.ఆ పోస్ట్ లో లోకేష్ ఏం చెప్పారంటే.. 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండిచాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికికొత్తేమీకాదు.ఉర్సాకంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోనిఐటి పార్క్ హిల్ -3లోఎకరంకోటి రూపాయలు చొప్పున మూడున్నరఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున56.36ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు..చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు?'అంటూ సవాల్ చేశారు నారా లోకేష్.ఇంకా, నారా లోకేష్ తన పోస్ట్‌లో ఏమన్నారంటే..'మీఐదేళ్ల విధ్వంసపాలనలోఒక్కకంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పనిచేస్తున్నాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నాం. కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం చూసి మీరు తట్టుకోలేకపోతున్నారు. ఈనో వాడండి కాస్త రిలీఫ్ వస్తుంది.' అంటూ సెటైరికల్ చురకలంటించారు నారా లోకేష్. మరి ఈ సవాల్‌ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటారో.. లేదో చూడాలి.

## ఎగిసిపడిన అగ్నిపర్వతం..

### భయాందోళనతో పర్యాటకుల పరుగు..



ఇటలీ: సిసిలీ ద్వీపంలో ప్రశాంతంగా ఉన్న మౌంట్ ఎట్నాఅగ్నిపర్వతం హఠాత్తుగా ఎగిసిపడింది. దీంతో ఆ ప్రాంతానికి చేరుకున్న టూరిస్టులు ఒక్కసారిగా పరుగులు తీశారు. ఆ క్రమంలో అందుకు సంబంధించిన దృశ్యాలను పలువురు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి వైరల్ అవుతున్నాయి. వీడియోలో అగ్నిపర్వతం నుంచి పెద్దఎత్తున పొగలు ఆకాశం వైపు దూసుకెళ్లడం చూడవచ్చు.ఆ క్రమంలో అనేక మంది పర్యాటకులు ఆ పర్వత సమీపం నుంచి పరుగులు తీస్తున్నట్లు కనిపించారు. వారిలో భయం కనిపించింది. ఎందుకంటే లావా ప్రవాహం వారి వైపు వస్తున్నట్లు కనిపించింది. అదే సమయంలో కొంత మంది టూరిస్టులు మాత్రం దూరం నుంచి ఆ దృశ్యాలను వారి ఫోన్లలో బంధించారు. సౌత్ ఈస్ట్ క్రేటం ప్రాంతంలోని ఓ భాగం కూలిపోయి మాగ్మాతో కలిసిపోయింది. దీంతో శక్తివంతమైన స్ట్రాంబోలియన్ పేలుళ్లు జరిగి, లావా ఫౌంటెయిన్ ఏర్పడిందని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా సల్ఫర్ డయాక్సైడ్ వంటి విషపదార్థాలు ఆకాశంలోకి విడుదలయ్యాయన్నారు. ఇటలీ జియోఫిజిక్స్ వల్కనాలజీ సంస్థ ప్రకారం ఇది స్ట్రాంబోలియన్ పేలుళ్ల రూపంలో జరిగిందని, ఇది తక్కువ శక్తితో కూడిన పేలుళ్లను సూచిస్తుందన్నారు. కాగా, ఈ ఘటన వల్ల స్థానిక ప్రజలకు మాత్రం ఎలాంటి ప్రమాదం జరగలేదు. 3,403 మీటర్ల ఎత్తుతో యూరోప్‌లోని అత్యంత ఎత్తైన అగ్నిపర్వతంగా ఉంది. ఇది సిసిలీ ద్వీపంలోని కాటానియా నగరానికి సమీపంలో కలదు. ఈ పర్వతం గతంలోనూ బద్ధలైంది. అయితే, ఈసారి విరుచుకుపడటం మరింత శక్తిమంతంగా జరిగింది. అగ్నిపర్వత పేలుడు ప్రకృతిలోని శక్తిని, అందాన్ని చూపిస్తోందని పలువురు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి వాటి పట్ల పర్యాటకులు, స్థానికులు జాగ్రత్తగా ఉండాలని కూడా సూచించారు.

## ప్రాజెక్టుపై కేంద్రం ముందుకు ఏపీ ప్రతిపాదనలు..



న్యూఢిల్లీ: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పై కేంద్రం ముందుకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పోలవరం నుంచి బనకచర్ల (కు నీటి తరలింపు ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర అధికారులు పూర్తి వివరాలు అందించనున్నారు. రూ.81 వేల కోట్ల 81,000 తో రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టును ప్రతిపాదిస్తోంది. ఈ ప్రాజెక్టుతో రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై రాష్ట్ర ఆర్థిక, నీటిపారుదల శాఖల అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. గత నెల జరిగిన భేటీల్లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను ప్రధాని మోదీ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్)కు ఏపీ సీఎం చంద్రబాబువివరించారు.కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదనపై పూర్తి వివరాలు ఇవ్వాలని గతంలో కేంద్ర ఆర్థిక శాఖ కోరింది. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం 3 గంటలకు ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేత్‌కు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ప్రాజెక్టు సమగ్ర వివరాలను అధికారులు కేంద్ర ఆర్థిక శాఖకు వివరించనున్నారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు వచ్చే లాభ నష్టాలపై వివరాలు అందించనున్నారు .భవిష్యత్తులో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా ఉంటుందని అధికారులు వివరించనున్నారు. తెలంగాణ లేవనెత్తుతున్న అభ్యంతరాలపై కూడా ప్రజెంటేషన్‌లో సమాధానం ఇచ్చే అవకాశముంది. సముద్రంలోకి వృధాగా పోతున్న సుమారు 2 వేల టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల ఎగువ ఉన్న తెలంగాణకు కూడా ఉపయోగమే ఉంటుంది తప్ప.. ఆ రాష్ట్ర నీటిని తామేమీ తీసుకోవడం లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## : 16 మంది నక్సలైట్లు లొంగుబాటు..

## నక్సల్స్ రహిత గ్రామంగా కెర్లపెండ



సుక్మా: వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలో నక్సల్స్‌ను నిర్మూలించడాన్ని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోవడంతో వారి లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ జిల్లా పోలీసుస్టేషన్‌లో 16 మంది నక్సలైట్లు సోమవారం నాడు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్టు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. వీరిలో తొమ్మిది మంది చింతలనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోకి వచ్చే కెర్లపెండ విలేజ్ పంచాయతీకి చెందిన వారు ఉన్నారు.మావోయిస్టు సిద్ధాంతాలు, స్థానిక గిరిజనులపై అకృత్యాలకు విసిగిపోయి, ప్రభుత్వ పునరావాస విధానంతో జనజీవన స్రవంతిలో కలవాలని లొంగిపోయిన నక్సలైట్లు కోరుకున్నట్టు ఎస్పీ తెలిపారు.పదహారు మంది నక్సలైట్లలో 9 మంది కెర్లపెండ గ్రామానికి చెందినవారే కావడంతో ఆగ్రామం నక్సల్స్ రహిత గ్రామంగా మారినట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వ స్కీమ్ ప్రకారం కోటి రూపాయలతో ఈ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నియద్ నల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) పథకం పట్ల వీరంతా ఆకర్షితులయినట్టు చెబుతున్నారు. లొంగిపోయిన వారిలో రీటా అలియాస్ దోడి సుక్కి (36) అనే మహిళ మావోయిస్ట్ సెంట్రల్ రీజనల్ కమిటీ (సీఆర్ఎస్)లో చురుకుగా వ్యవహరిస్తోంది. రాహుల్ పునెం (18) పీఎల్‌జీఏ సభ్యుడిగా ఉన్నారు. వీరి ఒక్కొక్కరిపై రూ.8లక్షల రివార్డు ఉంది. మరొకరిపై రూ.3లక్షలు, ముగ్గురిపై రూ.2లక్షల చొప్పున రివార్డు ఉంది. కాగా, గత ఏప్రిల్‌లో బడేసట్టి గ్రామాన్ని నక్సల్స్ రహిత గ్రామంగా ప్రకటించారు.

## జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### పీఎం సూర్యగర్ రిజిస్ట్రేషన్స్ పెంచండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 02- సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారుల తో సమావేశం ఏర్పాటు చేశారు .జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఈ నెల 5వ తేదీ నుండి ప్లాస్టిక్ రహిత వినియోగాన్ని ప్రారంభించాలని సూచించారు. అటవీశాఖ సహకారంతో జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటడంతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను విస్తృతం చేసి జిల్లాలో పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ అధిక సంఖ్యలో నమోదయ్యేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోర్టల్ లో వచ్చిన దరఖాస్తుల్లో 400 దరఖాస్తులకు అనుమతులు మంజూరు అయ్యాయని సంబంధిత దరఖాస్తుదారులకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. జనాభా నిర్వహణలో భాగంగా యువత, చంటి పిల్లల గణనీయ పెంపుదలకు ప్రభుత్వం సూచించిన తొమ్మిది ప్రశ్నలన్నిటిని క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## నగర పంచాయతీ ఛైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి ఎన్నిక



తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్‌గా కొలికపోగు నిర్మల ఎన్నికయ్యారు. ఆమెకు ఎక్స్ అఫిషియో సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మద్దతు తెలపడంతో ఆయన ఓటు సహా మొత్తం 11 ఓట్లు లభించాయి. వైసీపీ తరఫున 9 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. గత నెల రోజులుగా తీవ్ర ఉత్కంఠ నెలకొన్న తిరువూరు నగర పంచాయతీ తెలుగుదేశం కైవసం చేసుకుంది. గత నెల 19, 20 తేదీల్లో జరిగిన నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. కాగా వైసీపీ చైర్మన్ అభ్యర్థి మోదుగు ప్రసాద్‌కు 9 ఓట్లు వచ్చాయి. దీంతో చైర్మన్‌గా టీడీపీ అభ్యర్తి కొలికపోగు నిర్మల ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో మాధురి, అబ్సర్వర్ లక్ష్మీ నరసింహం ప్రటించారు.రెండు సార్లు వాయిదా పడిన తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియను సోమవారం ఆర్డీవో మాధురి నిర్వహించారు. ఈ ఎన్నికలో తెలుగుదేశం బలపరిచిన తిరువూరు 1వ వార్డు కౌన్సిలర్ నిర్మల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 20 మంది సభ్యుల్లో 10 మంది టీడీపీకి మద్దతు తెలపగా.. ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఉన్న ఎమ్మెల్యే కూడా టీడీపీకి మద్దతు ఇచ్చారు. దీంతో నిర్మల ఎన్నిక అయ్యారు. అయితే ఈ ఛైర్‌పర్సన్ పదవిని వైసీపీ కైవసం చేసుకునేందుకు కుయుక్తులు పన్నినా.. కుదరలేదు. ఎన్నిక జరగకుండా విజయవాడ నుంచి వచ్చిన దేవినేని అవినాష్, స్థానిక వైసీపీ నేతలు అడ్డుకున్నారు. దీంతో రెండు సార్లు ఎన్నిక వాయిదా పడింది. సోమవారం కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నిక పక్రియ పూర్తి చేశారు.మరోవైపు కృష్ణా జిల్లా, అవనిగడ్డలో సోమవారం కోలాహలంగా కొడాలి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తోట కనకదుర్గ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జనసైనికులు చల్లపల్లి నుంచి కొడాలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 03-06-2025

## కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న ఒక సంచలనాత్మక నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అమెరికా రాయబార కార్యాలయాలు విద్యార్థి వీసాల జారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఈ నిర్ణయం, ముఖ్యంగా చైనీస్ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపనుంది, ఎందుకంటే వారు అమెరికాలో అత్యధిక సంఖ్యలో ఉన్నత విద్య కోసం వచ్చే అంతర్జాతీయ విద్యార్థులలో రెండవ అతిపెద్ద సమూహం.ట్రంప్ నిర్ణయం అమెరికా, చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చింది. ట్రంప్ పరిపాలన గతంలోనూ వీసా విధానాలను కఠినతరం చేసినప్పటికీ, ఈ సారి చైనీస్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం గమనార్హం. అమెరికా రాష్ట్ర కార్యదర్శి మార్కో రూబియో తన ట్వీట్‌లో, చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధాలు ఉన్న విద్యార్థులు లేదా కీలక రంగాలలో చదువుతున్న వారి వీసాలను రద్దు చేయడం ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కీలక రంగాలలో సాంకేతికత, ఇంజనీరింగ్, శాస్త్రీయ పరిశోధనలు ఉండవచ్చని భావిస్తున్నారు.అమెరికాకు తమ పిల్లల్ని పంపాలంటే తల్లిదండ్రులు ఒకటికి పదిసార్లు ఆలోచిస్తున్నారు. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత అక్కడి యూనివర్సిటీలపై, విదేశీ విద్యార్థులపై ఆంక్షలకు తెర లేపారు. అమెరికాకు తమ పిల్లల్ని పంపించి నిజంగానే మంచివిద్యను అందించాలనుకొనే తల్లిదండ్రులు ఉన్నారు.మన సమాజంలో, ఎంత ఖర్చయినా సరే పిల్లల్ని అమెరికా పంపి తమ స్టేటస్ పెంపుగా భావిస్తున్న తల్లిదండ్రులూ ఉన్నారు. ఆసియా దేశాల నుంచి 1960 దశకంలో అనేక విద్యావంతులు అమెరికాకు వెళ్లారు. మన దేశం నుంచి కూడా అమెరికాకు అప్పుడు అవ సరమైన శాస్త్రజ్ఞులు, ఇంజినీర్లు, డాక్టర్లు వలస వెళ్లారు. అక్కడ పీహెచ్‌డీలు పూర్తి చేసి తమ రంగాల్లో రాణించారు. మన దేశానికి ఎంతో పేరు తెచ్చిన వారు ఉన్నారు. ఇప్పుడు అమెరికన్ ఐటీ కంపెనీలకు సీఈఓలుగా మనవాళ్లు ఎదిగినట్టుగానే అప్పుడు వివిధ రంగాల్లో మనవాళ్లు ప్రఖ్యాతి గడించారు. విభిన్నమైన ఆలోచనలకు కేంద్ర బిందువుగా అమెరికా విశ్వవిద్యాలయాలు పేరు తెచ్చుకున్నాయి. రాజకీయ, ఆర్థిక, సామాజిక, వైజ్ఞానిక రంగాల్లో పలువురుమేధావులను అక్కడి యూనివర్సిటీలు అందించాయి. మన దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ ఎదుట అక్కడి విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న మన దేశ విద్యార్థులు కొందరు నిరసన తెలిపారు. భారత కాన్సులేట్ అధికారులకు ఇది కోపం తెప్పించింది. నిరసన తెలిపిన ఆ విద్యార్థుల పేర్లు ఇవ్వాల్సిందిగా యూనివర్సిటీని అడిగారు. అయితే, నిరసన తెలపడం వారి హక్కు, వారి పేర్లను ఇచ్చేది లేదని యూనివర్సిటీ స్పష్టం చేసింది. ఇది గత కాలం ముచ్చట. ఇప్పుడు ట్రంప్ సర్కారులో అలాంటి విద్యార్థుల వీసాలు రద్దు కావచ్చు.అమెరికాకు వలస వస్తున్న విద్యార్థులు వీసా పొందే సమయంలోనే ఇప్పుడు తమ 'కాండాక్టు సర్టిఫికెట్' ఇచ్చుకోవాల్సి ఉంటుంది. సోషల్ మీడియాలో వారి భావజాలాన్ని నిశితంగా పరిశీలించడం జరుగుతుంది. అమెరికా యూనివర్సిటీల్లోని మన దేశ విద్యార్థులు ఇప్పటికే తమ సోషల్ మీడియా ఖాతాలను తొలగించుకొని ఉంటారు. కొత్తగా అమెరికాకు వెళ్లాలనుకొనే విద్యార్థులు ఇక రాజకీయ నిరసన ప్రదర్శనల్లో పాల్గొని వున్నా, అక్కడ క్లాసులు ఎగ్గొట్టినా వీసాలకు ముప్పే. ట్రంప్ సర్కారు అనుసరిస్తున్న.ఈ ధోరణిని అక్కడి కోర్టులు తప్పు పడుతున్నా, ఇది మన దేశంలో పిల్లల్ని అమెరికాకు పంపించాలని కలలు గన్న తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తున్నది. అమెరికాలో డాలర్ డ్రీమ్స్ ఇక అంత సులభం కాదని విద్యార్థులూ కలత చెందుతున్నారు.ఎలాగోలా వీసా సంపాదించినా అమెరికాలో ఇక మన బతుకు దుర్భరమేనని సాధారణ అభిప్రాయం మన విద్యార్థుల్లో కలుగుతోంది. ఇప్పటి వరకు దాదాపు మూడున్నర లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏటా మన దేశం నుంచి అమెరికాలో చదువుల కోసం వెళుతున్నారు. ఈ విద్యా సంవత్సరంలో అక్కడి షరతులు, నిబంధనలను గమనిస్తే గాని అమెరికాలో భారతీయ విద్యార్థుల పరిస్థితి ఏమిటనేది తేలుతుంది ట్రంప్ పరిపాలన చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధాలు ఉన్న విద్యార్థులు అమెరికా యొక్క సున్నితమైన సాంకేతిక రహస్యాలను యాక్సెస్ చేయవచ్చనే ఆందోళనను వ్యక్తం చేసింది.అమెరికా?చైనా మధ్య కొనసాగుతున్న సుంకాల యుద్ధం ఈ నిర్ణయానికి ఒక కారణంగా ఉండవచ్చు. చైనా నుండి దిగుమతులపై అధిక సుంకాలు విధించడంతో పాటు, ఈ వీసా ఆంక్షలు చైనాపై ఒత్తిడి పెంచే వ్యూహంగా భావించబడుతోంది.ట్రంప్ పరిపాలన ఇమ్మిగ్రేషన్ విధానాలను కఠినతరం చేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయం చైనీస్ విద్యార్థులతో పాటు, ఇతర దేశాల నుండి వచ్చే విద్యార్థులను కూడా ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికా యొక్క విభిన్న సంస్కృతి మరియు అగ్రగామి విద్యా సంస్థలు అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షిస్తాయి. కానీ, ఈ కఠిన వీసా విధానాలు వారి కలలను నీరుగార్చే అవకాశం ఉంది. ఇది అమెరికా యొక్క విద్యా రంగంపై కూడా ఆర్థిక ప్రభావం చూపవచ్చు, ఎందుకంటే అంతర్జాతీయ విద్యార్థులు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తారు.ఈ ఆంక్షల కారణంగా, చైనీస్ విద్యార్థులు కెనడా, యూరప్, ఆస్ట్రేలియా వంటి ఇతర దేశాల వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఈ దేశాలు అంతర్జాతీయ విద్యార్థులను స్వాగతించే విధానాలను అమలు చేస్తున్నాయి. అయితే, అమెరికా యొక్క ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు, పరిశోధనా అవకాశాలు ఇప్పటికీ చాలా మంది విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉన్నాయి.

# తెలంగాణ ఏర్పాటులో బీజేపీదే కీలక పాత్ర

### కాంగ్రెస్, బీఆర్ఎస్లు ప్రజలను వంచించాయి
### ఈటల రాజేందర్



హైదరాబాద్, జూన్ 2(న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీది కీలక పాత్ర అని, కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశాయని బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మూడు తరాల ఉద్యమ ఫలితంగా, వేలాది మంది బలిదానాల తర్వాత తెలంగాణ ఏర్పడిందని, ఆ త్యాగాలను ఈ పార్టీలు మర్చిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, "69 ఉద్యమంలో 369 మంది విద్యార్థులను బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు తెలంగాణ ఇచ్చింది మేమేనని చెప్పుకోవడం సిగ్గుచేటు" అని విమర్శించారు. నిజంగా ఇచ్చే ఉద్దేశం ఉంటే 69లోనే తెలంగాణ ఏర్పడేదని అన్నారు. కాకినాడ తీర్మానంతో బీజేపీ రెండు రాష్ట్రాల సిద్ధాంతానికి జీవం పోసిందని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో, "తెలంగాణ చిన్నమ్మ" సుష్మా స్వరాజ్ తెలంగాణ యువతకు, విద్యార్థులకు అండగా నిలిచారని, "బిడ్డలారా మీరు చావకండి, మేం ఉన్నాం" అని భరోసా ఇచ్చారని ఈటల గుర్తు చేసుకున్నారు. పార్లమెంట్లో బీజేపీ తెలంగాణకు మద్దతుగా నిలబడిందని, రాజ్నాథ్ సింగ్ నాయకత్వంలో రెండు రాష్ట్రాలు కావాల్సిందేనని స్పష్టం చేసిందని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం వేలాది మంది పిల్లలు ప్రాణాలర్పించారని, కానీ ఆ త్యాగాలకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ కుక్కలు చింపిన విస్తర కాదు, గొప్ప రాష్ట్రంగా ఏర్పడే ఆస్కారం ఉంది" అని తాము పోరాడామని గుర్తు చేశారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కంటే తక్కువ జనాభా ఉన్నప్పటికీ, తెలంగాణ రిచెస్ట్ స్టేట్గా ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని తిరోగమనంలోకి తీసుకెళ్తోందని విమర్శించారు. బీజేపీ నాయకత్వంలో, మోదీ అండదండలతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తిస్తున్నారని అన్నారు. యావత్ తెలంగాణ సమాజం మార్పు కోరుకుంటోందని, భారతీయ జనతా పార్టీ తప్ప మరో మార్గం లేదని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి జూన్ 2(న్యూస్ పల్స్)ప్రజలంతా కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11 ఏళ్లు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈరోజు భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే జీఎస్సార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.తరువాత తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థికవృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అక్కడున్న వారితో ఎమ్మెల్యే ప్రతిన బూనారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో.. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు..అదేవిధంగా, మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు.


## పేరుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు



కారేపల్లి, జూన్ 2 : ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామ పంచాయతీలో పూరిండ్లు ఉన్న వారిని వదిలిపెట్టి ఇందిరమ్మ కమిటీలతో ఎక్కువగా భూములు ఉన్నవారికి, పక్కా ఇల్లు కలిగిన వారిని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు తెలుపుతూ బాధితులు సోమవారం బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎర్రటి ఎండలో మోకాలిపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేరుపల్లి పంచాయతీ వ్యాప్తంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న సంపన్న కుటుంబాలకు ఇండ్లను కేటాయిస్తున్నారని, ఎంపిక చేసిన లిస్ట్‌ను రహస్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు కూడా పాలక పక్షానికి అనుకూలంగా ఇందిరమ్మ కమిటీ వారు పంపిన పేర్లను ఎంపిక చేస్తున్నారే తప్పా క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం ఎంపిక చేయడం లేదన్నారు.ఉన్నతాధికారులు ఇప్పటికైనా పరిశీలించి నిరుపేద, పూరి గుడిసెలో ఉన్న వారికి న్యాయం చేయాలని కోరారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారుల లిస్ట్‌ను గ్రామ పంచాయతీ బోర్డు నందు అతికించాల్సిన కార్యదర్శులు లిస్ట్ బయట పెట్టకుండా గోప్యంగా ఉంచినట్లు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఎంపీడీఓ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గ్రామ కమిటీ సభ్యుడు పప్పుల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పప్పుల నిర్మల, బాధితులు అజ్మీర సరిత, శంకర్, ధార బక్కయ్య, అజ్మీర నగేశ్, ధారా రాంబాబు, పాయం భిక్షపతి, రవి, గుగులోత్ సుభద్ర, కోటం నాగమణి, అజ్మీర లక్ష్మి, విక్రమ్, గడ్డి రేణుక పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 02-: ప్రజల నుంచి వచ్చే వినతుల్ని సకాలంలో పరిష్కరించాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు సూచించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు సంబంధిత అధికారుల తో సోమవారం మున్సిపల్ కార్యాలయం లో కూర్చున్నారు . ప్రజారోగ్యానికి సంబంధించిన 1 వినతిపత్రం మాత్రమే వచ్చిందని తెలిపారు. వాటిని సకాలంలో పరిష్కరించాలని సంబంధిత విభాగాల అధికారికి అసిస్టెంట్ కమిషనర్ ఆదేశించారు. సహాయ కమిషనర్ వెంకట దాస్. రెవెన్యూ అధికారి. ఎస్. వెంకటరెడ్డి. టౌన్ ప్లానింగ్ అధికారి నాయక్. శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్. ఏఇ మనోహర్. సీనియర్ అసిస్టెంట్లు వేణు. జిలాని బాష. జూనియర్ అసిస్టెంట్లు. రాంప్రసాద్. ఛరణ్. రేణుక. రాజేష్ తదితరులు పాల్గొన్నారు .



## తెలంగాణ ఏర్పాటులో బీజేపీది కీలక పాత్ర

### కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రజలను వంచిస్తోంది
### బీజేపీ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 2(న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీది కీలక పాత్ర అని, మొట్టమొదట కాకినాడ తీర్మానంతో తెలంగాణకు బీజం వేసిందే బీజేపీ అని ఆ పార్టీ సీనియర్ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో, గాలి వాగ్దానాలతో ప్రజలను వంచిస్తోందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. సోమవారం తెలంగాణ బీజేపీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు."నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని గుర్తు చేస్తూ, సుష్మా స్వరాజ్ వంటి నేతల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు ఉద్యమ స్ఫూర్తితో సమరభేరి మోగించాయని, ఎంతో మంది జైలు పాలయ్యారని అన్నారు. వారి త్యాగాల సాక్షిగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను చిత్తశుద్ధితో నెరవేర్చాలని, ముఖ్యంగా తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి నేతల కృషితో కేంద్రం నుంచి తెలంగాణ అభివృద్ధికి అనేక నిధులు వస్తున్నాయని తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలు చేయకుండా, కేంద్రం చేస్తున్న కార్యక్రమాలకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.కొందరు కాంగ్రెస్ నాయకులు సైనికుల త్యాగాలను, ఆపరేషన్ సింధూర్ను అపహాస్యం చేస్తున్నారని, ఇటువంటి చర్యలను మానుకోవాలని హితవు పలికారు. ప్రపంచమంతా నివ్వెరపోయేలా ఉగ్రవాదాన్ని మట్టుపెడుతూ, ప్రధాని మోదీ ప్రపంచ నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. అమరవీరుల సాక్షిగా, సమగ్ర అభివృద్ధి చెందిన తెలంగాణగా, అన్ని వర్గాల శ్రేయస్సుతో ముందుకు సాగడం బీజేపీతోనే సాధ్యమని పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

## 3పోలీస్ అధికారులు, సిబ్బందికి,ప్రజలకు, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.

### పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ,

గోదావరిఖని:రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారతదేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల కంటే తక్కువ సమయంలో అభివృద్ధి పథంలో నడుస్తోంది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యం అవుతూ శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క విషయంలో తెలంగాణ ముందంజలో ఉంది. ఇదే విధంగా భవిష్యత్తులో కష్టపడి పని చేసి ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టి పోలీస్ శాఖ తరపున సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళ భద్రత అనేది తెలంగాణ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యతలో ఉంది దానిలో భాగంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల రక్షణ కోసం శ్రమించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది అని తెలిపారు. మనం అమలు చేస్తున్న పద్ధతులను దేశంలోని ఇతర రాష్ట్రాల పోలీసులు వచ్చి పరిశీలించి వివరాలు తెలుసుకొని వెళ్లడం జరుగుతుంది. భరోసా సెంటర్ లు ఏర్పాటు చేసి బాధితులకి భరోసా, అండగా పోలీసులు ఉన్నారని నమ్మకం కల్పించడం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ ఏర్పడిన నుండి తెలంగాణ ప్రాంతంలో అసాంఘిక మావోయిస్టు మరియు టెర్రరిస్టు కదలికలు చర్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజల జీవన సాగించడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఇన్ఫోర్స్మెంట్ వర్క్ నిర్వహించడం జరుగుతుంది. ప్రజలలో పోలీస్ పై ఒక మంచి భావన ఏర్పడింది. గంజాయి నిర్మూలనలో భాగంగా డ్రగ్ కంట్రోల్ టీమ్ లనీ ఏర్పాటు చేసి అక్రమ రవాణా, సరఫరా, సేవించడం పై పటిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది . గంజాయి రహిత ప్రాంతంగా మార్చాలని ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్లు నిర్వహిస్తున్నాం. భవిష్యత్తులో పోలీస్ వారికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ ప్రత్యేకమైన స్థానం ఉండాలని సీపీ ఆకాంక్షించారు.2024 సంవత్సరంలో గ్రూప్-1 మరియు గ్రూప్-ఎఎఎ సర్వీసుల పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా నిర్వహించడానికి నిర్దేశించిన పరిపాలనా ప్రక్రియల అమలులో పోలీస్ నోడల్ అధికారిగా టీ జి పి స్ సి పరీక్షలకు పోలీస్ వైపు నుండి మొత్తం ఇన్‌ఛార్జ్‌గా అధికారులకు మార్గనిర్దేశం చేసిన పనితీరు ,విధులను గుర్తించి టీ జి పి స్ సి కమిషన్ ఛైర్మన్ ఇచ్చిన ప్రశంస పత్రం ను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్ లకు , లకు సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ప్రతాప్, సురేందర్, స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

నర్సంపేట జూన్ 211 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వరంగల్ కూడలి లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ సర్పంచ్ నల్ల మనో రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి బి ఆర్ ఎస్ కే వి జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి మాజీ ఎంపీపీ రుద్ర ఓంప్రకాష్,మాజీ కౌన్సిలర్స్ బండి రమేష్, మండల శ్రీనివాస్,బండి ప్రవీణ్, ఎండి పాషా,నాగిశెట్టి ప్రసాద్ రాయిడి దుష్యంత్ రెడ్డి గందె చంద్రమౌళి దేవజు సదానందం,రామా సహాయం సుధాకర్ రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు,వాసం సాంబయ్య,శివరాత్రి స్వామి, పుల్లూరు స్వామి, నాయకులు మాజీ పట్వారి రామారావు, బైరి తిరుపతిరెడ్డి, ఇర్ఫాన్, కొల్లూరి లక్ష్మీనారాయణ, పెండ్యాల యాదగిరి, రాయరాకుల సారంగం, రావుల సతీష్, పెరుమాండ్ల రవి,బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య,చుక్కా అనిల్, మంద ప్రసాద్, అప్పల సుదర్శన్,నాయిని వేణుచందు, దొమ్మటి సంతోష్ గౌడ్, బగ్గి రాజు, మద్దెల సాంబయ్య, తోటకూరి సదానందం, ఐలోని శీను, గిరగాని సాంబయ్య గౌడ్, ఆబోతు రాజు, రచ్చ రఘు, పోతరాజు బాబు, పి కృష్ణ, వీరస్వామి, బిక్షపతి, బాబు పైసా ప్రవీణ్ తాబేటి శంకర్ పట్వారి రాజయ్య, రాపోలు సురేందర్, సుందరగిరి క్రాంతి, బోలె పాషా, తాబేటి రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించారు.

# కేబినెట్ లో ఎర్త్...బెర్త్...

విజయవాడ, జూన్ 2, కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జూన్ 4 నాటికి కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. గత ఏడాది జూన్ 4న ఫలితాలు వచ్చాయి. టిడిపి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. అయితే అభివృద్ధి పనులపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నెలలోనే రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టునుంది. అయితే రాజకీయంగా పట్టు పెంచుకునేందుకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులను ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏడాది పాలన సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇంకా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులతో పాటు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పై హామీ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగితే నాగబాబు తో పాటు బిజెపి ఎమ్మెల్యే ఒకరికి క్యాబినెట్లో అవకాశం కల్పించే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.రాజ్యసభ పదవుల భర్తీ సమయంలో నాగబాబుకు సర్దుబాటు చేయలేకపోయారు. ఆ సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రకటన చేశారు. మెగా బ్రదర్ నాగబాబును రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి ప్రకటించలేదు. ఎప్పుడు అనేది ఇంతవరకు స్పష్టత రావడం లేదు. అయితే ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న తరుణంలో కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మారుతున్న

### పది రోజుల్లో విస్తరణ...

లెక్కలతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సీఎం చంద్రబాబు సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచిస్తున్నారు. అయితే కొందరి మంత్రుల పనితీరులో మార్పు రాకపోవడంతో వారిని మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. 25 మంది మంత్రులకు గాను 24 మంది మాత్రమే ఉన్నారు. ఖాళీగా ఉన్న ఆ స్థానాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. అదే సమయంలో బిజెపికి మరో మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ వస్తోంది. ఇప్పటికే కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు కేటాయించారు. ఈ లెక్కన ఏపీలో కూడా బిజెపికి మరో మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు బిజెపికి మంత్రి పదవి ఇవ్వాలంటే ఒక మంత్రి ఉద్వాసన ఖాయం. అయితే ఒకరినే మంత్రి పదవి నుంచి తొలగిస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేని ఓ ముగ్గురు నుంచి ఐదుగురు మంత్రులను తొలగిస్తే.. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వొచ్చని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుపుతారా? అన్నది ఒక అనుమానమే.పనితీరు బాగా లేకపోవడంతో.. మహానాడు విజయవంతంగా పూర్తయింది. టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఓ ముగ్గురు మంత్రులను తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. వారి పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని తెలుస్తోంది. ఇంతకుముందే సీఎం చంద్రబాబు పలుమార్లు వారిని హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యంగా గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి పనితీరు అస్సలు బాగోలేదని.. ఆయనపై వివాదాలు నడుస్తున్నాయని ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఓ మంత్రి సైతం పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారని తెలుస్తోంది. ఈ జాబితాలో రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి కూడా ఉన్నారని సమాచారం. అయితే టీడీపీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనవసరంగా ఇప్పుడు మంత్రి పదవులను గెలికితే అసలుకే ఎసరు వస్తుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఆచితూచి నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఏపీలో బంగారం గనులు

కర్నూలు, జూన్ 2 ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజాల అన్వేషణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఖనిజాన్వేషణకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో సున్నపురాయి, మాంగనీస్, బంగారం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించుకుంటే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయంటున్నారు. విజయవాడలో కేంద్ర గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సదస్సులో ఖనిజాన్వేషణ, వెలికి తీయడం, వేలం సహా పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఖనిజ నిల్వల వెలికితీతపై చర్చ జరిగింది. మైనింగ్ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం సహకరిస్తుందని.. రాష్ట్రంలో ఖనిజాల అన్వేషణకు నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఖనిజాలను వాటిని ఉపయోగించుకుంటే పరిశ్రమల ముఖచిత్రం మారుతుందని వ్యాఖ్యానించారు.కేంద్ర గనుల శాఖ నిర్దేశించిన స్టేట్ మైనింగ్ రెడీనెస్ ఇండెక్స్‌లో ఏపీ మూడింట్లో 'ఏ' కేటగిరీలో నిలిచిందన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. మైనింగ్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు వస్తాయని.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఏపీలో ఖనిజాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై జీఎస్ఐ, ఐబీఎం, ఎంఈసీఎల్‌తో కలిసి సమావేశం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎంఈసీఎల్ డైరెక్టర్ పంకజ్ పాండే, జీఎస్ఐ డైరెక్టర్ సత్యనారాయణ మహాపాత్రో, ఐబీఎం కంప్ట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు. ఎగువ సీలేరులో 1,350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు సీఎస్ విజయానంద్ తెలిపారు. ఏపీ జెన్‌కో ప్రాజెక్టులపై ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. అటవీ భూముల అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కమలపాడు, యాగంటి, రాజుపాలెం, అరవేటిపల్లి, గడికోత, దిన్నేపల్లి ప్రాంతాల్లో పీఎస్‌పీ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి 14 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు తగ్గట్టుగా వనరులను అభివృద్ధి చేయాలన్నారు. జెన్‌కో చేపట్టిన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. 2027 జనవరి నాటికి పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పూర్తవుతుందని జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.

# టెన్త్ వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు

విజయవాడ, జూన్ 2,ఆంధ్రప్రదేశ్‌లో 2025 మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు వెలుగులోకి వచ్చాయి. ఫలితంగా పాఠశాల విద్యాశాఖ అప్రమత్తమై చర్యలకు ఉపక్రమించింది. తొలిసారిగా, ఘోరమైన తప్పిదాలకు పాల్పడిన ఐదుగురు మూల్యాంకనాధికారులను సస్పెండ్ చేసినట్లు అధికారికంగా ప్రకటించింది.ఈసారి గూఅ పరీక్షల ఫలితాలపై అనేక సందేహాలు తలెత్తడంతో విద్యార్థులు భారీగా రివాల్యుయేషన్, రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 66,363 స్క్రిప్టులపై దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 64,251 రీవాల్యుయేషన్, కాగా 2,112 రీకౌంటింగ్ దరఖాస్తులు ఉన్నాయనేది స్వయంగా విద్యాశాఖ విడుదల గణాంకాలు చెబుతున్నాయి. ఈ స్క్రిప్టులలో 11,175 స్క్రిప్టుల్లో మార్కుల లోపాలు గుర్తించినట్లు తెలుస్తోంది. అంటే సుమారుగా 18% తేడాలు తేలాయి. మిగతా 55,188 స్క్రిప్టుల్లో ఎటువంటి మార్పులు రాలేదు.ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక ఉదాహరణ మరింత కలకలం రేపింది. ఓ విద్యార్థిని అన్ని సబ్జెక్టులలో 90కి పైగా మార్కులు సాధించగా, సోషల్ సబ్జెక్టులో కేవలం 23 మార్కులు రావడంతో ఆమె రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసింది. రీవాల్యుయేషన్ ఫలితాలలో అదే సోషల్ సబ్జెక్టులో ఆమెకు 96 మార్కులు వచ్చాయి. ఆమె మొత్తం మార్కులు 575/600గా నమోదయ్యాయి. ఈ విషయం బయటకు రావడంతో, మిగతా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. దీంతో రీవాల్యుయేషన్ కోసం ముందుకు వచ్చారు.తేలిన లోపాలు విధాన పరమైన వైఫల్యాలురీవాల్యుయేషన్ ప్రక్రియలో గుర్తించిన లోపాలు:టోటలింగ్ లోపాలు: మార్కుల మొత్తాన్ని తప్పుగా లెక్కించడం.ఓఎంఆర్ లో మార్కుల నమోదు లోపం: స్క్రిప్ట్‌లో ఇచ్చిన మార్కులు ఓఎంఆర్ షీట్‌లో తప్పుగా మార్చిడి.మార్కులు ఇవ్వకపోవడం: కొన్ని సరైన సమాధానాలకు మార్కులు ఇవ్వకపోవడం లేదా శూన్యంగా ఉండిపోవడం.ఇన్ని లోపాలు ఉన్నా మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు , చీఫ్ ఎగ్జామినర్లు ? వాటిని గుర్తించడంలో విఫలమైంది. ఇది వ్యవస్థపై విశ్వాసాన్ని కుదిపేసింది.విద్యాశాఖ ఈ సందర్భాన్ని శిక్షణగా తీసుకుని, ముందుకు ఈ లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటోంది. 2026 నుండి నిర్వహించనున్న గూఅ పరీక్షలలో ఓఎంఆర్ డిజైన్ మార్చడం, మూడు స్థాయిల పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడం, తప్పుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం వంటి చర్యలను తీసుకోవాలని నిర్ణయించింది.

# ఆ మూడు శాఖలపైనే జనసేన దృష్టి

విజయవాడ, జూన్ 2, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీకి కేటాయించిన మూడు శాఖలపై మాత్రం ఫోకస్ పెట్టారు. ఉప ముఖ్యమంత్రిగా మిగిలిన శాఖలను ఆయన ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఏర్పాటయిన తొలినాళ్లలో హోంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పుడు సంచలనమే అయ్యాయి. హోంమంత్రికి చేతకాకుంటే తాను ఆ శాఖను తీసుకోవాల్సి వస్తుందని కూడా అని ఆయన ఒకరకంగా టీడీపీకి కేటాయించిన శాఖలపై కూడా కాస్త కటువుగానే వ్యవహరించేవారు. కానీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తమ పార్టీకి కేటాయించిన శాఖల పర్యవేక్షణకు మాత్రమే పరిమితమయినట్లు కనిపిస్తుంది. మిగిలిన శాఖల జోలికి ఆయన పోవడం లేదు.ప్రధానంగా తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు అటవీ శాఖపై కూడా ఇప్పటికే పట్టు సంపాదించిన పవన్ కల్యాణ్ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో సక్సెస్ అయ్యారు. గ్రామీణ రహదారులను మెరుగుపర్చేందుకు కూడా నిధులను కేటాయించారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా రాష్ట్రానికి తీసుకు వచ్చి గ్రామీణాభివృద్ధి పాలనలో గతంలో ఎన్నడూ రాని విధంగా నిధులు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ నేతలతో ఉన్న సత్సంబంధాలతో మెరుగ్గా నిధులను రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇక తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్ కు పర్యవేక్షిస్తున్న సినిమాటోగ్రఫీ, టూరిజంపైన కూడా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా సినీ థియేటర్లలో బంద్ కు ఎగ్జిబిటర్లు పిలుపు నిచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. థియేటర్లలో సోదాలు, దాడులు చేయిస్తూ ఆహార పదార్థాల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. తన సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ కు ముందు ఈ బంద్ నిర్ణయం పై ఆగ్రహంతో పవన్ ఈ దాడులు చేయిస్తున్నారన్న విమర్శలు వినిపించినప్పటికీ థియేటర్లలో ఆహార వస్తువుల ధరలు పది నుంచి ఇరవై శాతానికి తగ్గిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవడంతో పవన్ చర్యల వల్లనేనని ప్రజలు భావిస్తున్నారు.

మరో ముఖ్యమైన శాఖ పౌర సరఫరాల శాఖ. ఈ శాఖ చాలా కీలకమైనది కూడా. పేదలతో నిత్యం టచ్ లో ఉండే శాఖ కావడంతో పవన్ దీనిపై కూడా దృష్టిపెట్టారు. పవన్ కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగి రేషన్ దుకాణాలను ఈ రోజు నుంచి రెండు పూటలా నిర్వహించేలా ఆదేశాలు విడుదల చేయించగలిగారు. అంతేకాదు ఆదివారం కూడా రేషన్ సరుకులు ఇవ్వాలని తెలిపారు. రేషన్ ను గత ప్రభుత్వం వాహనాల ద్వారా అందచేయడం వల్ల ఎక్కువగా దుర్వినియోగం అవుతుందని, అందుకే రేషన్ దుకాణాల ద్వారానే పంపిణీ చేయాలని నిర్ణయించడం వెనక కూడా పవన్ కల్యాణ్ ఆలోచన ఉంది. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు నూనె, పప్పు వంటి వస్తువులను కూడా చౌకగా సరఫరా చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద పవన్ కల్యాణ్ మూడింటిపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. తమకు అప్పగించిన శాఖల్లో వైఫల్యం ఉండకూదన్నది ఆయన ఆలోచనగా ఉంది.

# ఒకేసారి 3 లక్షల మందికి లబ్ధి

విజయవాడ, జూన్ 2 ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి.

# బేగంపేటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

కమాన్ పూర్,రామగిరి మండలంబేగంపేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ జెండా వద్ద సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ (అవతరణ) దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ మాట్లాడుతూ అమరుల త్యాగ ఫలితం నాటి యూపీఏ చైర్పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ నిర్ణయం మంత్రి శ్రీధర్ బాబు పదవుల త్యాగం కారణంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు.స్వరాష్ట్రం తెలంగాణలోని తొలి పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం విధ్వంసమైందని తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో సామాజిక తెలంగాణ సాకారదిశగా తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతుందని దాసరి శివ తెలిపారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో తన మంత్రి పదవులకు రాజీనామా చేసిన గొప్ప త్యాగశీలి శ్రీధర్ బాబు అని నాడు ప్రజల కోసం మాజీ స్పీకర్ శ్రీపాదరావు రక్తాన్ని చిందించి ప్రాణ త్యాగం చేస్తే స్వరాష్ట్రం కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడం కోసం ఉమ్మడి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు మంత్రి పదవులకు రాజీనామా చేయడం వారి త్యాగానికి నిదర్శనమని దాసరి శివ తెలిపారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి శ్రీధర్ బాబు మేధోమధనం చేస్తూ అటు రాష్ట్రాన్ని ఇటు మంథని నియోజకవర్గాన్ని వాయువేగంతో అభివృద్ధి చేస్తున్నారని దాసరి శివ పునరుద్ఘాటించారు.కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్ సీనియర్ నాయకులు దాసరి శివ మాతంగి కుమార్ (కుమార్ ఆర్ట్స్) దుర్గి కొమురయ్య ఇల్లందుల కరుణాకర్ కెక్కర్ల శ్రీనివాస్ ఇల్లందుల సతీష్ బాలసాయి ట్రేడర్ బర్పటి మల్లయ్య ఇల్లందుల సతీష్ (కంగన్ హాల్) వెంకటేష్ బాణాల వీరాచారి గోవిందుల కొమురయ్య కోంద్ర సారయ్య నాంపల్లి తిరుపతి రేగళ్ల భరత్ అంకతి కుమార్ బర్పటి కొమురయ్య బొంతల రవి బుర్ర సారయ్య నాంపల్లి రవితేజతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం


కర్నూలు, జూన్ 2, తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్‌కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్‌ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్‌పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు.డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళ్లు పడటంతో రివర్ బెడ్‌ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్‌ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్‌మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్‌మెంట్ ఉంటే డ్యామ్‌కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్ చేస్తుంది అంటున్నారు.గతంలోనే ఈ ప్లంజ్‌పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్‌కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్‌పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్‌సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్‌పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారునిండు కుండలా ప్రాజెక్టులుభారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో?కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జురాల నిండుకుండలా ఉండగా? మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది.కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో? కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు.ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం?. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా?ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో? నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.శ్రీశైలం పూర్తి స్దాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో?. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం ఖాయంగానే కనిపిస్తోంది.మరోవైపు నాగార్జున సాగర్ లో పరిస్థితి చూస్తే ఇవాళ ఉదయం రిపోర్ట్ ప్రకారం నీటిమట్టం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా? 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే?. 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది.ఇన్ ఫ్లో నిల్ ఉండగా? ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత? గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

# వెన్నుపోటు దినోత్సవ నిరసన కార్యక్రమ పోస్టర్ విడుదల..



విభారే న్యూస్ జూన్ 02 ఎమ్మిగనూరు..సోమవారం రోజు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మిగనూరు,గొనెగండ్ల,నందవరం మండల కేంద్రాలలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు నందవరం మండల కన్వీనర్ జే.శివారెడ్డి,గొనెగండ్ల మండల కన్వీనర్ వేముగోడు కృష్ణ రెడ్డి,ఎమ్మిగనూరు మండల యువ నాయకులు ఎర్రకోట రాజీవ్ రెడ్డి,ఎమ్మిగనూరు మండల ఎంపీపీ కేశన్న ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవం నిరసన కార్యక్రమం పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్.లక్ష్మీకాంత్ రెడ్డి,రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి,జిల్లా సమాచార హక్కు చట్టం విభాగ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటేకల్ లక్ష్మన్న ఎమ్మిగనూరు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు. టీ మురళి నాయుడు,నియోజకవర్గ వాలంటీర్ విభాగ అధ్యకులు యస్.కె.బాబులాల్,సీనియర్ నాయకులు సోగనూరు భీమిరెడ్డి, వైస్ ఎంపీపీ గుడికల్ పోలయ్య, నందవరం సర్పంచ్ తోట సావిత్రి,కడివేళ్ల సర్పంచ్ రంగస్వామి,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్ భాష,భాస్కర్ రెడ్డి,మాజీ మండల కన్వీనర్ దొరబాబు నాయుడు,కాశి విశ్వనాధ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాటికే దాదా సాబ్(చికెన్ రాజా),పేట అల్లా బకాష్,మండల యువ నాయకులు ఇమ్రాన్,పూలచింత సురేష్,మల్కాపురం పెద్దయ్య,కందనాతి వేణుగోపాల్ రెడ్డి,టీ.యస్ కులూరు హనుమంతు,కడివేట్ల నాగభూషణం రెడ్డి,కడివెట్ల తిమ్మప్ప ఆచారి,పార్లపల్లి కృష్ణ,గౌడ్,మీసాల సంపత్ గౌడ్,ఎల్లా గౌడ్,చాంద్ తాత,చంద్రశేఖర్ ఆచారి, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను వేధిస్తున్న డీఈ పై చర్యలు తీసుకోండి:సిఐటియూ నాయకుల డిమాండ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 02- మున్సిపల్ వర్కర్స్ పై అసభ్య పదజాలంతో దూషిస్తున్న మున్సిపల్ డి. ఈ. నాగభూషణం రెడ్డి పై చర్యలు తీసుకోవాలని సిఐటియూ నాయకులు సోమవారం మున్సిపల్ కార్యాలయం యందు ధర్నా చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా కు , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసుకు . ఎమ్ ఈ గురప్పయాదవ్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మునిసిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి విచారించి తగిన రీతిలో చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా విరమించడం జరిగింది. . ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, యూనియన్ జిల్లా కన్వీనర్ భాస్కరాచారి, యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్ లు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదాము, రామకృష్ణ, సిద్దయ్య, మురళి, ప్రసాదు, సతీషు బాల రంగయ్య తోపాటు 260 మంది మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే స్ట్రీట్ లైటింగ్ కార్మికులు, వాల్వు ఆపరేటర్స్, పార్కులలో పనిచేసే కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్లు, పాల్గొన్నారు.

## ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి.... జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా.

- - విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 02- జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు పునరావృత్తం కాకుండా చూడాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ సమస్యలు అత్తారింటి వేధింపులు మొదలగునవి ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ . యుగంధర్ బాబు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు**




విభారే న్యూస్. కర్నూల్. ప్రతినిధి. జూన్. 2ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న సమస్యలకు సత్వరమే పరిష్కార చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 16 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన విన్నపాల్లో కొన్ని..1. నగరంలోని ముఖ్య కూడళ్లలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష, సి.హెచ్. శ్రీనివాసులు వినతిపత్రం అందజేశారు.2. శ్రీనివాస నగర్ నందు కుక్కల బెడద ఎక్కువైందని



స్థానికులు దాసన్న ఫిర్యాదు చేశారు.3. ఎఫ్‌సిఐ కాలనీ-1 నందు జీడి దీపాలు మరమ్మతులు చేపట్టాలని స్థానికుడు ఆర్.శ్రీనివాసరావు విన్నవించారు.4. జొహారపురం ఇందిరమ్మ కాలనీ నందు డ్రైనేజీ నీరు సక్రమంగా ప్రవహించడం లేదని స్థానికుడు సి.వెంకటరమణ ఫిర్యాదు చేశారు.5. ఏ. క్యాంపు భారత్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు సుభాషిణి, సరోజమ్మ, సుశీలమ్మ విన్నవించారు. 6. కృష్ణ నగర్ ఐటిసి వద్ద ఓపేన్ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని సంకల్ప సాయి స్వామి నగర్ వాసులు జి.రామకోటయ్య, పి.శివప్రసాద్ కోరారు.7. ఈ నెల 7న బక్రీద్ సందర్భంగా ఈద్గాల్లో శుభ్రత చేపట్టాలని మన్సూర్ బాష, అబ్బాస్, తదితరులు విన్నవించారు.

# ప్రజా విజ్ఞప్తులను నాణ్యతతో పరిష్కరించండి: జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 02-ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజాకుమారి మాట్లాడుతూ ప్రజలనుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి



సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు విఐపి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సీఎం కార్యాలయ ఫిర్యాదులను కూడ పరిష్కరించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యల నీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 83 ఫిర్యాదులను విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

విభారే న్యూస్ జూన్ 02 కర్నూలు జిల్లా ప్రతినిధి..ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 83 ఫిర్యాదులు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన. జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని.1) కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో ఇంటర్ చదివిన మా అమ్మాయికి, అబ్బాయికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఫరూక్ అనే వ్యక్తి రూ. 2 లక్షల 26 వేలు తీసుకొని మోసగించారని కర్నూలు, అరుంధతి నగర్ కు చెందిన డి . ఉమాబాయి ఫిర్యాదు చేశారు.2) కర్నూలులో ఇంటింటి సర్వే చేయించే ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు రూ. 26 వేలు జీతం అని చెప్పి రవి, ధనుంజయ్ లు మా ఇద్దరిని నుండి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు సీతారామ నగర్



కు చెందిన టి . గురు పవన్ భరత్, గురు కిశోర్ వర్మలు ఫిర్యాదు చేశారు.3) కెనడాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ కు చెందిన అభిలాష్ రూ. 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , బుధవార పేటకు చెందిన అఖిలేష్ ఫిర్యాదు చేశారు. 4)చిట్టీల పేరుతో డబ్బులు కట్టించుకుని కర్నూలు షరీఫ్ నగర్ చెందిన హేమంత్ కుమార్, అతని తల్లి పరమేశ్వరి లు కలిసి మోసం చేశారని కర్నూలు ఆదిత్య నగర్ చెందిన శివ రాఘవాచారి ఫిర్యాదు చేశారు.5) నా భర్త చనిపోయిన తర్వాత అత్త, మామలు నా పుట్టింటి వారు ఇచ్చిన బంగారు ఆభరణాలు, నా భర్త ఆస్తి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పిల్లల భవిష్యత్తు గురించి , నా జీవనాధారం గురించి ఆలోచించి న్యాయం చేయాలని కర్నూలు సీతారాం నగర్ కు చెందిన ఎస్. మౌలాబి ఫిర్యాదు చేశారు.6) విడాకులు ఇవ్వకుండానే మొదటి భర్త కు విడాకులు ఇచ్చినానని చెప్పి , నన్ను పెళ్లి చేసుకొని నా డబ్బులు, బంగారం తీసుకొని నన్ను మోసం చేసి న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు మండలం, వెంకాయ పల్లె గ్రామానికి చెందిన అశోక్ కుమార్ ఫిర్యాదు చేశారు.7) కర్నూలు శర్వన్ రియల్ ఎస్టేట్ కు చెందిన ఇషాద్ ఆదిత్య నగర్ లో ప్లాట్ ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని రూ. 5 లక్షల 50 వేలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు,అశోక్ నగర్ కు చెందిన మంజుల ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,సీఐ లు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కు అన్ని కళాశాలల విద్యార్థులతో నమోదు చేయించండి : జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూన్ 02-జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదయ్యారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర-2025పై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదు అవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 8 లక్షలుగా నిర్ణయించిన నేపథ్యంలో ఇంటర్మీడియట్, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులను యోగాంధ్ర యాప్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకే జిల్లా స్థాయి, మండల స్థాయి ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన ట్రైనర్లకు ఒక్కొకరికి 50 మందిని కేటాయించడం జరుగుతుందని వారికి మూడు రోజుల్లో మూడు విడతలుగా శిక్షణ పూర్తి చేయాలని నోడల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఇప్పటి వరకే గెలుపొందిన వారిని మండల స్థాయికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత నెల 31వ తేదీన శ్రీశైలం మహాక్షేత్రంలో 1500 మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా మహానందిలో 7వ తేదిన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన 75 సం.లు పైబడిన వారిని కూడా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా జూన్ 16వ తేదీన జిల్లాలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఫిర్యాదుల వేదిక దివ్యాంగులకు కూడా అనుకూలంగా ఉండాలి.....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- జూన్ 2 సోమవారం రోజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు డోన్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నరసింహులు కి నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజ్ గౌడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అండర్ గ్రౌండ్ ఫ్లోర్ నందు ఏర్పాటు చేశారని ఒక డోన్ మున్సిపాలిటీ లోనే సెకండ్ ఫ్లోర్ నందు పిజిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసినందు వల్ల వయోవృద్ధులు దివ్యాంగులు హార్ట్ పేషెంట్లు ఆస్మా పేషెంట్లు సెకండ్ ఫ్లోర్నకు పోలేక పట్టణంలో జరుగుతున్న పారిశుభ్రము వీధిలైట్లు త్రాగునీరు అక్రమ కట్టడాలు తదితర విషయాలపై పిజిఆర్ఎస్ నందు ఫిర్యాదు ఇవ్వాలంటే సెకండ్ ఫ్లోర్ కు పోలేక చాలామంది ఫిర్యాదులు నమోదు చేసుకోలేకపోతున్నారని కొంతమంది వృద్ధులు మరియు దివ్యాంగులు మా వినియోగదారుల సంఘమునకు ఫిర్యాదులు ఇచ్చి ఉన్నారు ఇంతవరకు డోన్ మున్సిపాలిటీ తయారైనప్పటి నుండి పి జి ఆర్ ఎస్ నందు ఒక ఫిర్యాదు కూడా నమోదు కాలేదు. ఎందుకంటే పి జి ఆర్ ఎస్ ఎక్కడ ఉంది అనేది డోన్ పట్టణ వినియోగదారులకు తెలియదు దాదాపు లక్షల కు పైగా జనాభా ఉన్న డోన్ మున్సిపాలిటీ నందు పిజిఆర్ఎస్ బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం వినియోగదారులు చెల్లించే పన్నుల నుండి మున్సిపల్ అధికారుల జీతాలు సిబ్బంది జీతాలు వినియోగదారులు చెల్లించే పన్నుల నుండే చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయించింది అయితే వినియోగదారులకు పిజిఆర్ఎస్ సేవలు మున్సిపల్ అధికారులు చేయడం లేదు టౌన్ ప్లానింగ్ అధికారి పి జి ఆర్ ఎస్ మీటింగ్ లో కూడా హాజరు కావడం లేదు పిజిఆర్ఎస్ ఫిర్యాదులను కూడా నమోదు చేయడం లేదు కావున వెంటనే పి జి ఆర్ ఎస్ సెంటర్ ను గ్రౌండ్ ఫ్లోర్లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించడం జరిగినది ఈ విషయంపై ప్రజాసంఘాల నాయకులు విప్లవ సంఘాల నాయకులు సామాజిక సేవా సంఘాల నాయకులు రాజకీయ మేధావులు దళిత పొడుగు బలహీన వర్గాల సంఘాల నాయకులు పి జి ఆర్ ఎస్ కార్యాలయమును గ్రౌండ్ ఫ్లోర్లో ఏర్పాటు చేసే విధంగా స్టేట్మెంట్లు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం కన్వీనర్ జయ మనోజ్ బేతంచెర్ల మండలం వినియోగదారుల రక్షణ సంఘం కన్వీనర్ రవికుమార్ ప్యాపిలి మండల వినియోగదారుల రక్షణ సంఘం కన్వీనర్ ఊటకుండా చిన్నమద్దయ్య వెల్దుర్తి మండల కన్వీనర్ కాల్వ ఓం నారాయణ డోన్ మండల కన్వీనర్ బోయ విధేయుడు తదితరులు పాల్గొన్నారు



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**